## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**వికారాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** మనస్థాపంతో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. వికారాబాద్ సీఐ టంగుటూరి శ్రీ ౧ తెలిపిన వివరాల ప్రకారం...వికారాబాద్ పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్ లో గల ఉప్పు మల్లప్ప, శోభ దంపతులు శుభకార్యాలలో వంటల కాంట్రాక్ట్ తీసుకొని పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఏకైక కుమారుడైన మంజునాథ్ (20) పదవ తరగతి వరకు చదువు కొనసాగించి పరీక్షలో ఫెయిల్ అయ్యాడు. నాటి నుంచి మంజునాథ్ ఖాళీగా ఉంటూ తీవ్ర మనస్థాపం చెందేవాడు. ఇది గమనించిన తల్లిదండ్రులు ఖాళీగా తిరగకుండా ఏదైనా పని వెతుక్కోవాలనీ పలుమార్లు సూచించారు. ఇదిలా ఉండగా గురువారం మృతుడు తల్లిదండ్రులైన మల్లప్ప, శోభ లు జహీరాబాద్ లో జరిగే ఓ శుభకార్యంలో వంటలు చేసేందుకు వెళ్ళారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంజునాథ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు చేసుకున్నాడు. మృతుడు తల్లి శోభ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## పోచారం మున్సిపల్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 17, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబరు 46తో పాటు పలు చోట్ల అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను మున్సిపల్ అధికారులు శుక్రవారం జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేయించినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని మోడీ బిల్డర్స్, రాజీవ్ గృహకల్ప కాలనీ రోడ్లలో అక్రమంగా నిర్మాణలు చేపట్టగా వాటిని తొలగించినట్లు తెలిపారు. మున్సిపల్‌లో అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపడితే తొలగిస్తామని అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ ఎ. సురేశ్ తెలిపారు.



పోచారం మున్సిపల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన షెడ్డును జేసీబీ యంత్ర సహాయంతో తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

# రుణాల మంజూరులో బ్యాంకర్ల పాత్ర కీలకం

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 17, ప్రభాతవార్త**

రుణాల మంజూరులో బ్యాంకర్ల పాత్ర కీలకమని, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బ్యాంకర్ల త్రైమాసిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాల కింద రుణాలను ప్రభుత్వాలు మంజూరు చేస్తున్నట్లు, వాటిని లబ్ధిదారులకు అందేలా బ్యాంకర్లు కృషి చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక నుంచి రుణాలు అందించే వరకు బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగ ఏసిపి వార్షిక ప్రణాళిక లక్ష్యం 190శాతం సాధించటం జరిగిందన్నారు. అదే విధంగ ప్రభుత్వ పథకాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. విద్యార్థులకు సంబంధించి వారి ఉన్నత చదువులకు విద్యా రుణాలను అత్యధిక సంఖ్యలో మంజూరు చేయాలని ఎలాంటి అభ్యంతరాలు చూపకుండ ఉంటే వారి భవిషత్‌ను అందించిన వారు అవుతారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కార్యక్రమాలకు, ప్రాముఖ్యత రంగాలలో లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని, నిజమైన లబ్ధిదారులను ఆదుకోవాలని వారి ఆర్థిక వికాసానికి తోడ్పడాలని బ్యాంకర్లకు జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. బ్యాంకర్లు లబ్ధిదారులకు సంబంధించి ధరఖాస్తులను ఎప్పటికపుడు పరిశీలించి రుణాలు మంజూరు చేయాలని, తప్పనిసరి పరిస్థితిలో వాటిని తిరస్కరించేటపుడు కావలసిన సలహాలు,సూచనలు, కారణాలకు ధరఖాస్తుదారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. రుణాలు త్వరితగతిన గ్రౌండింగ్ జరిగేలా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటి వరకు అందజేసిన రుణాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లింగ్యానాయక్, లీడ్‌బ్యాంకు మేనేజర్ కిశోక్ కుమార్, కెనెరా బ్యాంకు ఏజిఎం ఇందిర, ఎస్‌బిఐ ఏజిఎం సతీష్, యూబిఐ ఏజిఎం ప్రకాశ్ రావు, టిజిబి యూసుఫ్, నాబార్డు అధికారి శవిశర్మ, ఆర్‌బిఐ అధికారి రాజేంద్రప్రసాద్, డిఆర్డీఓ పద్మజా రాణి, జడ్పీ సిఇఓ దేవసహాయం, ఎస్సీ కార్పోరేషన్ ఈడి బాలాజీ, ఆయా బ్యాంకుల అధికారులు, కంట్రోలర్స్, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,డిఆర్ఓ లింగ్యానాయక్, జడ్పీసిఇఓ దేవసహాయం, లీడ్‌బ్యాంక్ మేనేజర్, బ్యాంకర్ల సంబంధిత అధికారులు, తదితరులు

## ఎకరాకి లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలి

**-మాజీ మంత్రి ప్రసాద్ కుమార్**



బొప్పయి పంటను పరిశీస్తున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

**మర్పల్లి మార్చి 17 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలో గురువారం కురిసిన అకాల భారి వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను మాజి మంత్రి గడం ప్రసాద్‌కుమార్ శుక్రవారం నాడు పరిశీలించారు.మర్పల్లి, మోమిన్‌పేట్ మండలలాలోని పలు గ్రామాలలో వడగండ్ల వానకురుసి బారిగా పంటనష్టం జరిగిందనీ పంట నష్టపోయినా రైతులకు ఎకరాకు 1లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలనీ మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ డిమాండ్ చేశారు.రైతులు పంట పెట్టుబడులు పెట్టి,ఆహోర్ణిషలు కష్టించి,పంటలు సాగు చేసినా ప్రకృతి వైపరీత్యాలతో రైతులు కష్టాలను చవి చూస్తూన్నారని రైతులకు నష్టపరిహారం ఇస్తూ రైతు రుణ మాఫి చేయాలనీ ఆయన ప్రభూత్వానికి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు యు. రవిందర్, సలీం,ఆబ్రహాం,తదితరులు పాల్గోన్నారు.

## ఆస్తిపన్ను సకాలంలో చెల్లించండి : కమిషనర్ సురేశ్

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 17, ప్రభాతవార్త:**

మున్సిపల్ పరిధిలోని వారందరు ఆస్తిపన్నును సకాలంలో చెల్లించాలని లేనిచో చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్ర సురేశ్ అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని ఆస్తిపన్ను వసూలు విషయమై శుక్రవారం మున్సిపల్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో పర్యటించి ఆస్తిపన్ను చెల్లించని రెండు హాస్టల్ నిర్వహకులపై దాడిచేసి ఆర్టికల్స్‌ను సీజ్ చేశారు. దీంతో దిగివచ్చిన హాస్టల్ నిర్వహకులు అయిన తోట శ్వేతా సుధాశ్రీనివాస్‌రావు 3 లక్షల 34 వేల 169 రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. మరో హాస్టల్ నిర్వహకురాలు చిలుక సునీత 2 లక్షల 2 వేల 389 రూపాయలు చెక్కు రూపంలో చెల్లించినట్లు తెలిపారు. రొక్కం శ్రీకాంత్ రెడ్డి 83 వేల 358 రూపాయల ఆస్తిపన్ను చెల్లించి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెలాఖరుకల్లా ఆస్తిపన్ను చెల్లించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ నుండి ఆయా గృహ యాజమానులకు అందుతున్న సౌకర్యాలను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు మున్సి పల్ మేనేజర్ నర్సింహులు, జూనియర్ అసిస్టెంట్ బాలరాజ్, బిల్ కలెక్టర్లు మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో ఆస్తిపన్ను వసూళ్ల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ ఆర్ సురేశ్ తదితరులు

# పురాతన దేవాలయం పునర్ నిర్మాణం

**-భూమి పూజలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, సినినటుడు సుమన్ ఆల్‌ఇండియా పునర్‌నిర్మాణ ట్రస్టు చైర్మన్ ఆర్.కె. జైన్, మాజీ ఎమ్మెల్యే రత్నం**



**మొయినాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :**

మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం గ్రామ రెవెన్యూలో ఏన్నో ఎండ్ల తరబడి గ్రామంలో ఉన్న కుంచలపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులకు అందుబాటులో లేక కనుమరుగైన దశలో తిరిగి ఆల్‌ఇండయా పునర్‌నిర్మాణ ట్రస్టు చైర్మెన్ ఆర్.కె. జైన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, నరోత్తం రెడ్డి అధ్యక్షతన మాజి జెడ్పిటీసి కొంపల్లి అనంత రెడ్డి, మరియు గ్రామపెద్దల ఆధ్వర్యంలో దేవాలయాన్ని తిరిగి పునర్‌నిర్మాణం చేయడానికి ముందుకు వచ్చారు. శుక్రవారం ఉదయం గుడిని తిరిగి ప్రతిష్టించడానికి భూమి పూజ కార్యాక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిలుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, మాజి ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, సినినటుడు సుమన్, ఆల్ ఇండియా పురాతన దేవాలయాల ఆల్‌ఇండియా పునర్‌నిర్మాణ ట్రస్టు చైర్మెన్ ఆర్.కె. జైన్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఏన్నో సంవత్సరాల క్రితం ఇక్కడ దేవాలయాన్ని నిర్మించి అప్పటి పరిస్థితుల్లో ఉన్న అత్యాదునికి టెక్నాలజి వారు ఉపయోగించి అద్భుతమైన దేవాలయాన్ని కట్టడం గ్రామానికి ఎంతో మంచిదన్నారు. నాడు పూర్వికులు భక్తి శ్రద్దలతో నిర్మించిన దేవాలయాలు కాల క్రమేన అంతరించిపోయాయని అన్నారు, కాని పెద్ద మంగళారం గ్రామ సర్పంచ్ నరోత్తం రెడ్డి మరియు అనంతరెడ్డి ప్రత్యేక శ్రద్ద వహించి, నూతనంగా ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి ఆల్ ఇండియా పురాతన దేవాలయాల ఆల్‌ఇండియా పునర్‌నిర్మాణ ట్రస్టు ముందుకు రావడం ఎంతో శుభపరిమాణం అన్నారు, ఆల్‌ఇండియా పునర్‌నిర్మాణ ట్రస్టు చైర్మెన్ ఆర్.కె. జైన్ మాట్లాడుతూ... గ్రామానికి వెళ్తున్న ప్రజలకు ముందుగా దేశాలయం ఎదురురావడం ఎంతో మంచిదని ఆ కాలంలో పెద్దలు ఎంతో ముందుచూపుతో ఇక్కడ దేవాలయాన్ని నిర్మించారన్నారు, హిందు మతం అనేది చాల గోప్పదని గుర్తుచేశారు, కొంత మంది ఇతర మతాలను దుషిస్తున్నారని అది మన హిందు సాంప్రదాయం కాదన్నారు, అన్ని మతాలను గౌరవిస్తునే మన హిందు మతం యొక్క గోప్పతనం తెలియజేయాలన్నారు, మన సాంప్రదాయాలను, మన సంస్కృతిని మనమే కాపాడలని, తెలిపారు, ఇతర మతాలు వారు వారి మతాలను గూర్చి గోప్పగా చెప్పుకుంటే తప్పులేదని, వారిని విమర్షించ కూడదని అన్నారు, మన హిందు మతం ఎంత గోప్పదో ఈ సమాజానికి తెలియజేయాలన్నారు. ఇతర మతాలను హేలన చేసి మాట్లాడడం మర్కంగా ప్రవర్తించడం మన సభ్యత సంస్కారం కాదన్నారు, సర్పంచ్ నరోత్తం రెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో అప్పటి పెద్దలు ముందు చూపుగా ఆలయాన్ని నిర్మించినా ఆలయానికి భక్తులు వచ్చే విధంగా ఆలయ కార్యాక్రమాలు జరగక కనుమరుగైందని మానవులము నిమిత పాత్రదారులము మాత్రమే అని ఇప్పుడు దేవుడే ఆయన ఆలయానికి అందరిని ఇంత పెద్ద ఎత్తున నడిపించారన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

## కొడంగల్ శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**-భక్తుల కోలాహలం మధ్య శ్రీవారి ఆలయంలో కోవిల్ అల్వార్ తిరుమంజనం**

**కొడంగల్,మార్చి 17ప్రభాతవార్త**

పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వేదపండితులు శ్రీకారం చుట్టారు.తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానంగా కొనసాగుతు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలో 10 రోజుల పాటు భక్తుల కొలాహలం మధ్య కొడంగల్ శ్రీవారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమైయ్యాయి.ఆలయంలో మూలవిరాటు మూర్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం వైఖానస శాస్త్ర ప్రకారం కోవిల్ అల్వార్ తిరుమంజనం నిర్వహించారు.సుగంధ ద్రవ్యాలు,కుంకుమ, పసుపు, చందనం,కర్పూరం తదితర ద్రవ్యాలతో ఆలయాన్ని శుద్ధి చేశారు.అనంతరం భకు_లకు దేవదేవుల ధర్శన భాగ్యం కల్పించారు.ప్రతి సంవత్సరం ప్రోత్సవాలు తిరుమల తరహాలో నిర్వహించడం ఇక్కడి ఆలయ ప్రత్యేకత.ప్రతి నిత్య సేవలు,కైంకకరాయలు అలాగే తిరుమల తరహాలో నిర్వహించడం అనవాయితీగా వస్తుంది.బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సుప్రభాతం, తోమాల సేవ,అర్చన అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి విశేషంగా పాలు,పెరుగు,కొబ్బర పాలు,నెయ్యి,పసుపు,చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు,ఆలయ ధర్మకర్తలు తెలిపారు.సాయంత్రం శ్రీ విశ్వక్సేన స్వావారి తిరుచ్చి ఉత్సవం దేవాలయం నుంచి కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల పారువేట మండపం వరకు స్వామివారి ఉత్స ఊరేగింపు ఉంటుందన్నారు.అనంతరం పారువేట మండపంలో ముస్తాం గ్రహనం,అంకురార్పణ తదితర పూజలు కొనసాగుతాయని తెలిపారు.



శ్రీవారి అలకంరణకు సుగంధ ద్రవ్యాలను తీసుకువస్తున్న ఆలయ అర్చకులు

# ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డు కల్గి ఉండాలి

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 17, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు ఆధార్‌కార్డు కల్గి ఉండాలని, పదేళ్ల కోసారి ఆధార్‌కార్డులు అప్‌డేట్ చేసుకోవాలని, ఆధార్‌నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఆధార్ కార్డులు లేని వారు తప్పనిసరిగా ఆధార్‌కార్డులు కల్గి ఉండేలా కమిటీ చూడాలన్నారు. ఆధార్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పదేళ్లకోసారి గుర్తింపు కార్డు, చిరునామ, ధృవీకరణ పత్రాలు సమర్పించి కేంద్ర గుర్తింపు సమాచార నిధి (సిఐడిఆర్)లో అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దీని ద్వారా పౌరుల సమాచారం ఎప్పటికపుడు అప్డేట్ అవుతుందని యూఐడిఏఐ తెలిపిందన్నారు. దీనికి సంబంధించి మై ఆధార్‌పోర్టల్‌లో కానీ లేనట్లైతే దగ్గరలోని ఆధార్ కేంద్రం నుంచి ఆధార్ అప్డేట్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి తెలిపారు. ఆధార్ ప్రక్రియ నిరంతరంగ కొనసాగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆధార్ కార్డులు తీసుకోని వారు వెంటనే తీసుకునేలా తెలియజేయాలన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరు చిన్నారుల నుంచి వృద్దుల వరకు అందరికి ఆధార్‌కార్డు ఉండేలా మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ విషయానికి సంబంధించి తరువాత జరిగే సమావేశంలో తగిన పురోగతి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, డిఇఓ విజయ కుమారి, లీడ్ బ్యాంకు మేనేజర్ కిషోర్‌కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాక అధికారిణి పావని, అసిస్టెంట్ మేనేజర్ సత్యకళ(యూఐడిఏఐ) ఈడిఎం భానుప్రకాశ్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న డిఆర్ఓ, పలువురు అధికారులు

## ఏవీఎన్ రెడ్డి గెలుపు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపుకు నాంది

**- బిజెపి నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి - షాద్‌నగర్‌లో బీజేపీ గెలుపు సంబరాలు**

**షాద్‌నగర్, మార్చి 17, (ప్రభాతవార్త) :**



సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ పార్టీ నాయకులు

హైదరాబాద్ -రంగారెడ్డి - మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి గెలుపు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపుకు నాందిగా నిలుస్తుందని, బీజేపీ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి గెలుపును పురస్కారించుకొని షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలీలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా బాణసంచాలు కాల్చి, ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఉపాధ్యాయునికి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలే ఉదహారణగా నిలిచిందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రాబోతుందని, అందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే నాంధిగా నిలుస్తాయని ఆయన వాపోయారు. గతంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన అభ్యర్థులు అధికార పార్టీతో కుమ్మకై ఉపాధ్యాఉయల సమస్యలు పట్టించుకోలేదని, ఉపాధ్యాఉల సమస్యల పరిస్కారం కోసం ఏవీఎన్‌రెడ్డి కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అందెబాబయ్య, దేపల్లి ఆశోక్‌గౌడ్, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేష్‌గుప్త, మిథున్‌రెడ్డి, మనోహార్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వంశీకృష్ణ, చెట్ల వెంకటేష్, ఎంకనోళ్ల వెంకటేష్, శ్రీనివాస్‌చారి, మల్చారం మురళీ, మోహాన్‌సింగ్, గజ్జల ప్రవీణ్, ఋుషికేష్, సుధాకరప్ప, మణికంఠ, ఆకుల ప్రదీప్, లష్కర్‌నాయక్, శ్యాంసుందర్‌రెడ్డి, సత్యం, ప్రవీణ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల నివారణకు కృషి చేయాలి

**షాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :**

పాఠశాల స్థాయి నుంచే బాలికల రక్షణ, లైంగిక వేధింపుల నిరోధానికి కృషి చేయాలని జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అనిత తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థినీలకు ఏది గుడ్ టచ్, ఏది బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అభం శుభం తెలియని చిన్నారులపై కామాందుల కండ్లు పడుతున్నాయని, చాలా సందరా_ల్లో తెలిసిన వారి దుశ్చర్యే ఇదని, ఈ తప్పు జరగకుండా ఉండాలంటే మన పిల్లలకు ఏది గుడ్ టచ్, ఏది బ్యాడ్ టచ్ అన్నది తెలియాలన్నారు. తాకకూడదని చోట ఎవరైనా తడిమితే, భయపడకుండా డోంట్ టచ్‌మీ అని గట్టిగా అరిచేలా చెప్పాలన్నారు. బాడ్ టచ్ విషయంలో ముఖ్యంగా తల్లికి పూర్తి సమాచారం తెలియజేయాలన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, ఇంట్లో సమస్యగా ఉంటే పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆ విషయాన్ని ఫిర్యాదు చేయాలన్నారు. చదువుకునే ప్రాయంలో విద్యార్థులు సోషల్ మీడియా జోలికి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా వల్ల చదువులు పాడై ఆ తర్వాత బుద్ధి పాడై అనేక వ్యసనాలకు బానిసలుగా మారాల్సి వస్తుందన్నారు. చదువుకునే వయస్సులో విద్యార్థులు చిన్నప్పటి నుండే ఎంతో ఏకాగ్రతతో చదవాలని కష్టాన్ని ఇష్టపడి బాగా రాణించాలన్నారు. దీనికి సంబంధించిన అనేక ఉదాహరణాలు చెబుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీవాచ్ఛ, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



విద్యార్థులకు తగు సూచనలు చేస్తున్న జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అనిత

## ధన్నారంలో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహప్రతిష్టాపన మహోత్సవం



ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:**

మున్సిపల్ పరిధిలోని 2వవార్డు ధన్నారంలో శుక్రవారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా ఆంజనేయ స్వామి ఆలయాన్ని గ్రామస్తులు నిర్మించారు. ఇందులో భాగంగా విగ్రహ, ప్రతిష్టాపన, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు గత రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం ఆవాహిత పూజ కార్యక్రమం, భక్తుల సమక్షంలో వేద పండితులు యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, చండీ హోమం, పూర్ణాహుతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు హారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజ కార్యక్రమంలో మాజీమంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, దేవాలయాలు మనసు ప్రశాంతతకు నిలయాలుగా ఉంటాయని, దేవుని ప్రార్థించడం ద్వారా ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చామల రఘుపతిరెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, వెంకట్రామ్‌రెడ్డి, ఇతర నాయకులు దొడ్ల ఆనందం, రాకేశ్, శ్రీకాంత్, రాజు, టి.ఆనంద్, మేకల అమర్, విజయ్ తదితరులు ఉన్నారు.

## మెపా మండల కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న సంఘం జిల్లా నాయకులు

**వికారాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెసనల్ అసోసియేషన్ వికారాబాద్ మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా దుద్యాల వేణుగోపాల్, మండల ప్రధాన కార్యదర్శిగా వి.లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారికి జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా సంఘం జిల్లా అధ్యక్షులు శేరి రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్యాల వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## ధర్మం వైపు నిలిచిన ఉపాధ్యాయుల విజయం




**చేవెళ్ల, మార్చి 17, ప్రభాతవార్త :** హైద్రాబాద్ రంగారెడ్డి మహబూబ్‌నగర్ టిచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోన్ల తాపస్ మరియు బిజెపి అభ్యర్ధి ఎవియన్ రెడ్డి ఘనవిజయం సాధజంచిన సందర్బంగా మిఠాయిలు పంచుకొని బానస పేల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్న బిజెపి శ్రేనులు, ఈ సందర్బంగా అత్తిలి అనంతరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైద్రాబాద్ నియోజకవర్గం టిచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్ధి ఏవిఎన్ రెడ్డి విజయం, టిచర్లలో పేరుకుపోయిన ప్రభుత్వం వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు, ఇప్పటికైనా కేసిఆర్ కళ్లు తెరిచి టీచర్ల సమస్యల పరిష్కారానికి చోరవ చూపాలన్నారు, నియంతృత్వ, నియంత పోకడలకు పోయే ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు చేతిలో గుణపాఠం తప్పదన్నారు, రాబోయే సాధారణ ఎన్నికల్లో నూ ఈ ఫలితాలే పునరావృతం అవుతాయన్న విశ్వాసాన్ని, ఉపాధ్యాయులు అంధించారని పేర్కొన్నారు, ఇదే స్పూర్తితో ఉపాధ్యాయ లోకం ఈ ఉపధ్యా వ్యతిరేకత ప్రభుత్వాన్ని పడగిట్టడానికి మా వెంట నడుస్తారని ఆశిస్తూన్నామన్నారు,

## పేలిన కంప్రెషన్ బాంబు - గాయపడిన మేక

**యాచారం, మార్చి 17 ప్రభాతవార్త**

యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామ శివారులో గల పావురాల గుట్ట దగ్గర ఏర్పాటు చేసిన వెంచర్ వెనుక భాగంలో గాండ్లగూడ గ్రామానికి చెందిన మేకల కాపరి కసరమోని మల్లేష్ తన మేకలను మేపుతున్న క్రమంలో మేక చెట్ల పొదల్లో మేత మేస్తుండగా ఏర్పాటు చేసిన కంప్రెషన్ గోలి ఒక్కసారిగా పేలడంతో మేక తీవ్రంగా గాయపడింది. సదరు మేక నోటి భాగం గాయపడి తీవ్ర రక్తస్రావమైంది.

## ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తి మాజీ ఎంపిటిసి యాదగిరి



చిత్రకళలు వేస్తున్న మాజీ ఎంపిటిసి యాదగిరి

**యాచారం, మార్చి 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి ఉన్నత పదవులు అనుభవించి నేడు సాధారణ వ్యక్తిలా జీవిస్తున్నాడు. ఆయన కుంచ పడితే బొమ్మ దిగాల్సిందే అంటున్నారు. పుట్టి పెరిగింది గ్రామీణ ప్రాంతమైనా ఆయన హైద్రాబాద్‌లో ఎంతగానో చిత్రకళా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఎన్నో బహుమతులు పొందారు. మండలంలోని నందివనపర్తి మేజర్ గ్రామపంచాయితీ. దళిత సామాజిక వర్గం ఎక్కువగా ఉన్న గ్రామంలో, దళితులను చైతన్యపరచడంలో యాదగిరి ఎంతగానో కృషి చేశారు. అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులుగా ఆయన ఎంతగానో పేరుగాంచారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం అనేది ఆయనను చూసి నేర్చుకోవచ్చని పలువురు పేర్కొంటున్నారు. ఎంపిటిసిగా ఆయన గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.

## రెండు కార్లు ఢీ ...పలువురికి గాయాలు

**బొంరాస్‌పేట్, మార్చి17, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం భోజనగడ్డ తాండ శివారులో హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొనడంతో నాలుగురు వ్యక్తులకు తీవ్రగాయాలైన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని భోజనగడ్డ తాండ శివారులో జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని గాయపడిన వారు యాలాల మండలం చేన్నారం గ్రామం, మరి కొందరు హైదరాబాద్‌కు చెందిన వారిగా గుర్తించడం జరిగిందని అయన తెలిపారు. వారిని ప్రమాద స్థలం నుండి వైద్యం కోసం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని అందిన వెంటనే విచారణ చేపడుతామని ఎస్ఐ శంకర్ తెలిపారు.

## సిఎంఆర్ఎప్ పేదలకు వరం : వెంకటేష్ చారీ

**పెద్దేముల్, మార్చి 17, ప్రభాతవార్త:** సిఎంఆర్ఎప్ పేదలకు వరమని యంపిటీసీల పోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ అన్నారు. తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామానికి చెందిన ముత్తప్పకు రూ.1 లక్షా 25 వేలు, ఫయ్యుంకు రూ. 45 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా వెంకటేష్‌చారీ మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తు కేసిఆర్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని అన్నారు. తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ముందుకు వెళుతున్నారని, అందుకు తాండూరు ప్రజలు ఎమ్మెల్యేగా రోహిత్‌రెడ్డిని మళ్ళీ గెలుపించుకుంటారని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరప్ప, యువనాయకులు సంగమేశ్వర్, కమిటి అధ్యక్షులు ముస్తఫా, యువనాయకులు అంజి యాదవ్, నర్సింహ, వెంకట్, గుండప్ప, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న వెంకటేష్‌చారీ

# ప్రభుత్వ భూమి కబ్జా... పట్టించుకోని అధికారులు

**బిఆర్ఎస్ నాయకులు అండతోనే రియల్టర్ కబ్జా**

**బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బంది జిమ్మిక్**

**రూ.45 లక్షలు ఖర్చుచేసి, కోట్ల భూమిని కాజేసిన రియల్టర్**

**కోర్టును ఆశ్రయిస్తాం.. ప్రభుత్వ భూమిపై పోరాడతాం**

**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఖాజీపేట రాజేందర్ ఆరోపణ**



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**కొడివల్లి, మార్చి 17, ప్రభాతవార్త:** 15రోజులుగా ఓ బడారియల్టర్ బిఆర్ఎస్ నాయకుల అండదండలతో కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కబ్జాచేసి చదును చేస్తుంటే, నిత్యం జాతీయ రహదారి గుండా జిల్లా ఉన్నతాధికారులు చూస్తూ వెళుతున్నాతప్ప పట్టించుకోవడంలేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఖాజీపేట రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పక్షం రోజులుగా బిజెపి శ్రేణులు పోరాటం చేస్తున్నా జిల్లా యంత్రాంగంలో చలనం రాకపోవడం బాధాకరమన్నారు. 765డి జాతీయ రహదారికి ఆనుకుని వున్న సర్వేనెం. 245లో లావణి భూమి విస్తీర్ణం దాదాపు 436.14 ఎకరాలు ఉండగా, 245/1లో ప్రభుత్వ భూమి 334.16 ఎకరాలు ఉండగా, అందులో 290.15 ఎకరాలు గిరిజనుల పోడు భూమిగా గుర్తించగా, 53.1 ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించగా, 245/2 నుండి 245/18 వరకు 91 ఎకరాల భూమి పట్టాగా ఉన్నట్లు రెవెన్యూ అధికారులు వివరణ ఇచ్చినప్పటికి మొత్తం విస్తీర్ణంలో దాదాపు 10.38 ఎకరాల భూమి ఏమైనట్లు అని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను అడిగితే పొంతలేని సమాధానంతోపాటు, ధరణిలో పొందు పర్చిన విధంగా ఇవ్వడం జరిగిందని, అన్యాయం జరిగినట్లు గుర్తిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించండి అని ప్రస్తుత తహసీల్దార్ తెలిపినట్లు ఆయన వివరించారు. గతంలో ఇక్కడ పని చేసి బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బంది చేతి వాటంతో ధరణిలో తప్పుడు రికార్డులు పొందుపర్చినందున సర్వే నం. 245లో ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్చి ఉండవచ్చని అనుమానం కలుగుతుందని ఆయన తెలిపారు. రియల్టర్ పట్టా భూమిని కొనుగోలు చేసుంటే గిరిజనతండాలకు, తునికి గ్రామానికి రూ. 45 లక్షలు ఎందుకు ఇచ్చారో అర్థం కావటం లేదని ఆయన పేర్కొన్నారు. ఆ భూమిపై ప్రభుత్వ సర్వేయర్ చేత సర్వేచేయించి ఇచ్చిన లేఆవుట్‌లో క్లియర్‌గా 245 సర్వే నంబర్‌లో 7.18 ఎకరాల భూమి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై సమగ్ర సమాచారం కోసం ఈ నెల 2వ తేదీన ఆర్‌టిఐ ప్రకారం సమాచారంకై ధరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎట్టిపరిస్థితులో రియల్టర్ చేతు లో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని విడిపించు కోవడానికి కోర్టును ఆశ్రయించి తీరుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాఖేష్, ఓబిసి మోర్చా ప్రధాన కార్య దర్శి ఆశోక్, సతీస్, రమేష్, వెంకటేష్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్, మండల కార్యదర్శులుకుమార్, లక్ష్మణ్, సురేష్, వెంకటేష్, బూత్ అధ్యక్షులు రాజు, నాయకులుసత్యనారాయణ పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**కొందుర్గు, మార్చి 17, (ప్రభాతవార్త) :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ఈనెల 20వ తేది లోపు ధరఖాస్తు చేసుకోవాలని కొందుర్గు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి.థామస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 23న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు. నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ధరఖాస్తులు చేసుకోవడానికి అర్హులని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీగా ఏవీఎన్‌రెడ్డి గెలుపుపై బిజెపి సంబరాలు



ఘట్‌కేసర్‌లో సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, మార్చి 17, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి మద్దతుతో ఏవీఎన్‌రెడ్డి విజయం సాధించడంతో ఆపార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమాన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై విజయోత్సవ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద మిఠాయిలు తినిపించుకున్నారు. ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి గెలుపుపై హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి సంబరాలు జరుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రామోజీ, అంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మారెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు రామతీర్థ, రవీందర్‌రెడ్డి, తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నాయకులు సత్యనారాయణ, నర్సింహ్మా, నాయకులు రమేశ్, వీరేశం, సాయికృష్ణ, ప్రసాద్, మధు, చందుయాదవ్, రాజశేఖర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సుమిత్, విక్రాంత్‌రెడ్డి, సురేంద్ర, ఉదయ్, అంజనేయులు, శోభన్‌బాబు పాల్గొన్నారు.

## ఉద్దేమర్రిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



ఉద్దెమర్రిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచు వై.అనురాధరవీందర్‌రెడ్డి, పాల్గొన్న వైద్యులు, సిబ్బంది, ఆశవర్కర్లు, తదితరులు

**శామీర్‌పేట, మార్చి 17, ప్రభాతవార్త**

ఉద్దెమర్రి గ్రామంలో కంటి వెలుగు (శిబిరం) కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచు వై.అనురాధరవీందర్‌రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగ సర్పంచు అనురాధరవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న వారికి అవసరమైన వారికి కంటి అద్దాలు కూడ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గ్రామ ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరు ఆధార్‌కార్డుతో విచ్చేసి కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఆ తరువాత డివిజనల్ పంచాయతీ అధికారి (డిఎల్‌పిఓ) స్మితతో పాటు ఎంసిపల్లి మండల ఎంపిఓ బి.రవి విచ్చేసి కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్‌సింగ్, వార్డుసభ్యులు బల్వంతరెడ్డి, సంజీవయాదవ్, మధుసూదన్, నవీన్, నాయకులు రవీందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



లక్ష్మాపూర్ గ్రామంలో మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 17, ప్రభాతవార్త**

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళల్లో మరింత చైతన్యం రావాలని జై భీమ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాందాల స్వామి సూచించారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంతో పాటు కాన్షీరామ్ 89వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు మహిళలను సన్మానించి అభినందించారు. ఈ సందర్బంగ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, నాయకులు బండి జగన్నాధం, క్యాతం మధుకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం వారి ఆశయ సాధనల కోసం యువత, నాయకులు పాటుపడాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా సమసమాజ నిర్మాణంకు సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు పారుపల్లి బాలేశ్, నియోజకవర్గం కార్యవర్గసభ్యులు పారుపల్లి జహంగీర్, ఎల్లం, చిలకొల కిష్టయ్య, నర్సయ్య, చిలకొల పోచమ్మ, బాలమణి, పి.వసంత, కె.పద్మ, ఎల్లమ్మ, సుజాత, బాలనర్సమ్మ, లక్ష్మి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన

**ఘట్‌కేసర్, మార్చి 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బుగ్గనగర్‌లో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం ప్రజాప్రతినిధులు పరిశీలించారు. సహకార సంఘం స్థలం ఆవరణ సమీపంలోంచి డ్రైనేజీ పైపులైను ఏర్పాటు చేస్తుండటంతో మున్సిపల్, సహకార సంఘం పాలకవరాలు సంయుక్త పనులను సందర్శించి సమస్య రాకుండా చర్యలు తీసుకున్నారు. సొసైటీ ప్రహరి గోడ లోపలి నుంచి పైపులైను వేయుటకు చర్చించి ఔట్‌లెట్ డ్రైనేజీని అభివృద్ధి నిర్ణయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, అంజనేయులు, మల్లేశ్, జహంగీర్, సొసైటీ డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, ధర్మారెడ్డి, పోచిరెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్, ఎండి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎఫ్‌డిసి చైర్మన్

**మర్కుక్, మార్చి 17 (ప్రభాతవార్త):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఎఫ్‌డిసిచైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కర్కపట్ల గ్రామానికి చెందిన గాజు రాములు గతకొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. మృతుడు గాజు రాములుకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నందున ప్రమాద బీమా రూ.2 లక్షల చెక్కును మృతుడి భార్య సుజాతకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలతో కలిసి ప్రతాప్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని కొనియాడారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు కూడా ప్రమాద బీమా రూ.2 లక్షలు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు.

## సిపిఆర్ అందరూ నేర్చుకోవాలి

**చిన్నశంకరంపేట, మార్చి 17, ప్రభాతవార్త:** సిపిఆర్ ఎలా చేయాలో అందరూ నేర్చుకోవాలని, అత్యవసర సమయాలలో విలువైన ప్రాణాలను కాపాడవచ్చని మండల వైద్యాధికారి సాయిసింధూ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి భవనంలో చేగుంట మండల వైద్యాధికారి అనిల్‌తో కలిసి సిపిఆర్ గురించి అవగాహన కల్పించారు. సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని వారు తెలిపారు. ఆశా కార్యకర్తలకు సిపిఆర్ చేయడం ద్వారా ఆగిపోయిన గుండె ఎలా కొట్టుకుంటుంది వారికి అవగాహన కల్పించారు.

## విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు

మార్చి17, ప్రభాతవార్త :ప్రెప్ ల్యాడర్ ఫ్లాట్ ఫామ్ ద్వారా ఇప్పటికే ఎంతో మంది విద్యార్థులు తమ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. అయితే ఇటీవల ముగిసిన నీట్ పిజీ పరీక్ష ఫలితాల్లోనూ ప్రెప్ ల్యాడర్ ద్వారా సబ్జెక్టు నేర్చుకున్న విద్యార్థులు అద్బుతమైన ఫలితాలను సాధించారు. ఆలిండియా టాప్ 10 ర్యాంకుల్లో 8మంది అభ్యర్థులు ప్రెప్ ల్యాడర్ ద్వారా నేర్చుకున్నవారే ఈ టాప్ 8 ర్యాంక్ హోల్డర్‌లలో ఆలిండియా ర్యాంక్ 1 నుండి 10 ఉన్నాయి. ఎమ్‌బిబిఎస్ పూర్తి చేసి దేశంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులను అభ్యసించడానికి జాతీయ స్థాయి అర్హత మరియు ర్యాంకింగ్ పరీక్షలను ఎన్‌బిఈ నిర్వహిస్తుంది. ఎన్‌బిఈ ప్రకటించిన ఫలితాల్లో 8మంది ప్రెప్ ల్యాడర్ అభ్యర్థులు ఆలిండియా టాప్ ర్యాంకుల్లో 10 ర్యాంకుల్ని సాధించారు. అంతేకాకుండా 700కి పైగా మార్కులు తెచ్చుకున్నారని వెల్లడించింది.

## పుస్తెలు, మెట్టల వితరణ

**చిన్నశంకరంపేట, మార్చి 17, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామానికి చెందిన చాకలి శేఖర్, నర్సమ్మ దంపతుల కూతురు మమత వివాహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు రమణ సహకారంతో కాంగ్రెస్ నాయకులు పుస్తెలు, మెట్టెలను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొండ్ల రామస్వామి, వెంకటేశం, శేఖర్, బాబు తదితరులు ఉన్నారు.

**కొల్చారం మండలంలో ఆరు కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు...**

**కొల్చారం, మార్చి17 ప్రభాతవార్త:** మండలంలో ఆరు కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు బీజేపీ నాయకులు రామిరెడ్డి రఘువీరారెడ్డి పుస్తెలు, మెట్టెలు అందజేశారు. శుక్రవారం అప్పాజిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల లక్ష్మీ, రాములు దంపతుల కుమార్తె శిల్ప వివాహానికి, వరిగుంతం గ్రామానికి చెందిన వీరన్నగారి భారతమ్మ, కృష్ణ దంపతుల కుమార్తె వివాహానికి, కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కెం వినోద, రాజయ్య దంపతుల కుమార్తె రూప వివాహానికి, పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన అయ్యారి శోభ, అడివయ్య దంపతుల కుమార్తె సంధ్య వివాహానికి, కోనాపూర్ గ్రామానికి చెందిన మల్లయ్య, కిష్టయ్య దంపతుల కుమార్తె నవనీ వివాహానికి, కిష్టాపూర్ గ్రామానికి చెందిన తోష శోభ, భూమయ్య దంపతుల కుమార్తె వెంకటలక్ష్మీ వివాహానికి రామిరెడ్డి రఘువీరారెడ్డి పుస్తెలు, మెట్టెలను అందజేశారు.

## వినియోగదారుల భద్రతకు తోడ్పడే కొత్త ఫీచర్లు

శామీర్‌పేట మార్చి17, ప్రభాతవార్త : అత్యంత విలువైన ద్విచక్ర, త్రిచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో తన నేకెడ్ స్పోర్ట్స్ మోటార్ సైకిల్ బ్రాండ్ - పల్సర్ ఎన్ఎస్ సిరిస్‌లోని రెండు వేరియంట్లను తిరిగి ప్రారంభించింది. ఎన్ఎస్ 200, పల్సర్ ఎన్ఎస్ 160 ఇప్పుడు మరింత దూకుడు, మస్క్యులర్ స్టైలింగ్‌తో వస్తాయి. మెరుగ్గా హ్యాండిల్ చేయడానికి, మరింత భద్రతకు తోడ్పడే కొత్త ఫీచర్లతో పాటు, వాటిని ఔత్సాహికులకు నచ్చిన స్పోర్ట్స్ మోటార్ సైకిళ్లగా మారుస్తాయి. ఇవి నేకెడ్ స్పోర్ట్స బైకులకు చాలా కీలకమైనవి, బైకులు మరింత ఆకర్షణీయంగా మరింత దృష్టిని ఆకర్షించేలా చేస్తాయని వెల్లడించింది.

## బాధిత కుటుంబీకులకు పరామర్శ

**సిద్దిపేట రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** పట్టణ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు భారత్‌నగర్‌లో వృద్ధురాలు మల్లవ్వ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ బాధిత కుటుంబీకులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పబ్బోజి దయాకర్, మహిళా విభాగం అధ్యక్షురాలు మంతూరి సత్తమ్మ, పద్మ, భాగ్య పాల్గొన్నారు.

## మహిళల కోసం విద్య, ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలు

మేడ్చల్ మార్చి17, ప్రభాతవార్త : విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు ఆర్థిక సేవలు తదితర అవసరమైన సేవలను వారి చేతివేళ్ల వద్దే అందుకుంటున్నారు. వాట్సాప్ బిజినెస్ ప్లాట్‌ఫారమ్‌లో నిర్మించిన వాట్సాప్ చాట్‌బాట్‌లు, వ్యాపారాలు లేదా ఎన్‌జీవోలు కస్టమైజ్ చేసిన పరిష్కారాలను రూపొందించ గల ఏపిఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్, ఆరోగ్య సంరక్షణ ప్రధాతలు వినియోగిస్తున్నారు. వారి వినూత్నమైన ప్రత్యేకమైన సేవలను దేశంలోని పౌరులకు, ముఖ్యంగా దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వారిని కలుపుకొని మరియు సమర్థవంతంగా వినియోగించేందుకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. క్లిష్టమైన ఆరోగ్య సమస్యలను పరిష్కరిం చేందుకు మరియు ఆరోగ్యకరమైన దేశం కోసం పరిష్కారాలను రూపొందించేం దుకు వాట్సప్ పలు సంస్థలకు మద్దతు ఇచ్చింది. ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు వాట్సాప్‌ను సమర్థవంతమైన వేదికగా మారుస్తున్నాయి.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**తలకొండపల్లి మార్చి17, ప్రభాతవార్త :** పౌష్టికాహారాన్ని బాలింతలు గర్భిణీలు చిన్నారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు నిర్వహించిన అన్న ప్రసన్నం మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి హాజరై అన్నప్రసన్నం చేశారు. ఈ కార్యక్ర మంలో అంగన్ వాడీ సూపర్‌వైజర్ తిరుమల, అంగన్‌వాడీ ప్రతినిధి పద్మ లక్ష్మీదేవి, ఆశావర్కర్ జంగమ్మ, ఆయాసునీత, నాగమణి, గ్రామ మహిళలు, పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**తలకొండపల్లి మార్చి17, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలోని చంద్రధన, హోల్‌సింగ్ తండా మరియు పలుగురాళ్ల తండాలో వరి వేరుశనగ, మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలకు చీడపీడలు ,తెగుళ్ల వాటి నివారణ చర్యలను రైతులకు వివరించారు. అదే విధంగా కురిసిన వర్షానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాతిలావత్ శ్రీను, చేర్పుల చంద్రు వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిత, రైతులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 17, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలం లోని అన్ని శాఖల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని ఆయన సూచించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన సూచించారు. సమావేశం ఉదయం 11గంటలకు ప్రారంబమవుతుందని ఆయన పెర్కొన్నారు.

## ఎమ్మెల్సీ విజయ సంబురాలు



మాట్లాడుతున్న బిజెపి మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 17, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శుక్రవారం బీజెపి బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవిఎన్ రెడ్డి విజయం సాధించడంపై మం డల నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ముఖ్య కూడలీలలో టపాకులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య మాట్లా డుతూ ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం ఏవిఎన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్, సురేష్, మురళి, రాజు, నర్సింహులు, అంజి , రాము, రాజ్‌కుమార్, సాయి పటే ల్, శేఖర్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం

### -ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



భాదితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, మార్చి 17 ప్రభాతవార్త**

గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సంభవించిన వడగళ్ల వర్షం, ఈదురు గాలులకు నష్టపోయిన ప్రతి ఒక్కరినీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రె డ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి గ్రామం లో పర్యటించిన ఆయన ఇంటింటికి తిరిగి నష్టాన్ని పరిశీలించారు. దెబ్బతిన్న పంటలు, ధ్వంసమైన ఇళ్లను పరిశీలించారు. ప్రజల సాదక భాదకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం భాదితులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధం గా ప్రకృతి విపత్తు సంభవించిందన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ కోతకుర్మ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఆర్‌డీవో వెంకటాచారి, తహసీల్దార్ సుచరిత, ఏవో సత్యనారాయణ, ఎంపీడీవో విజయలక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్ గౌడ్, పాశ్చ భాష, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## సీసీ కెమెరాలను బహూకరించిన కృష్ణారెడ్డి

**కొందుర్గు, మార్చి 17, (ప్రభాతవార్త) :** తహసీల్దార్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించగా శుక్రవారం వాటిని తహసీల్దార్ రమేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య, సీనియర్ సహా యకులు అనిల్‌కుమార్, గిర్దావర్లు మహేందర్‌గౌడ్, శివకుమార్, కంప్యూటర్ ఆపరేటర్ హరీష్, నాకులు శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న తహసీల్దార్, దాత కృష్ణారెడ్డి, తదితరులు

